దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి: 3 | సంచిక : 213 | శనివారం 08. 8. 2026 | ఎడిటర్ వేముల అయోధ్య రాములు | పేజీలు 4 | వెల: 5.00

## 13న కేఆర్ఎంబీ త్రీ మెంబర్ కమిటీ భేటీ..

కృష్ణా నది నిర్వహణ బోర్డు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల వినియోగంపై త్రిసభ్య కమిటీ సమావేశం ఈ నెల 13న ఉదయం 11 గంటలకు హైదరాబాద్‌లోని కేఆర్ఎంబీ కార్యాలయంలో నిర్వహించనున్నారు. సమావేశంలో శ్రీశైలం, నాగార్జున సాగర్ ఉమ్మడి జలాశయాల్లో ప్రస్తుతం ఉన్న నీటి నిల్వలు, రెండు రాష్ట్రాల నీటి అవసరాలు, నీటి వినియోగంపై చర్చించనున్నారు. ఈ సమావేశానికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల ఇరిగేషన్ శాఖల ఈఎన్సీలు తప్పనిసరిగా హాజరుకావాలని కేఆర్ఎంబీ సభ్య కార్యదర్శి సతీష్ కంబోజ్ పేర్కొన్నారు. అలాగే ఈ సమావేశానికి సంబంధించిన సమాచారాన్ని రెండు రాష్ట్రాల జలవనరుల శాఖ ఉన్నతాధికారులకూ పంపించారు. ఈ మీటింగులో ప్రధానంగా




2025--26, 2026--27 నీటి సంవత్సరాలకు సంబంధించిన నీటి ఖాతాలు సైతం సమర్పించాల్సిందిగా కోరారు. కాగా.. బోర్డు మెంబర్ సెక్రెటరీ సభ్యుడిగా తెలంగాణ ఈఎన్సీ రమేష్ బాబు, ఏపీ జలవనరుల విభాగం ఈఎన్సీ నరసింహమూర్తి ఈ కమిటీలో ఉన్నారు.

## నీటి లభ్యత లేకుంటే వరి సాగు వద్దు..

- ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో అధిక నీరు అవసరమున్న పంటలను సాగు చేయద్దు
- లెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రులు
- ఆగస్టు తొలి వారంలో కురిసిన వర్షాలతో కొంత ఉపశమనం
- ఆ వర్షాలను ఆధారంగా చేసుకుని రైతులు వరి సాగుకు వెళ్లడం సముచితం కాదు
- ఒకసారి తడిపే అవకాశం లభించినా, రెండోసారి నీరు అందించే పరిస్థితి అనిశ్చితంగా మారే అవకాశం
- ప్రతి కమాండ్ ఏరియాలో ఎంత మేరకు సాగునీరు అందించగలమో,
- ఎక్కడ పరిమితులు ఉన్నాయో కలెక్టర్లు, నీటిపారుదల ఇంజినీర్లు, వ్యవసాయ అధికారులు రైతులకు అధికారికంగా తెలియజేయాలి



## ప్రైవేట్ స్కూళ్లలో ఫీజుల వివరాలు డిస్‌ప్లే చేయాలి: విద్యాశాఖ కీలక ఆదేశాలు

**తొలి సమయం హైదరాబాద్**

విద్యార్థుల పాఠశాల ఫీజుల వివరాలపై తెలంగాణ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని అన్ని ప్రైవేటు, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో ఫీజుల వివరాలను డిస్‌ప్లే చేయాలని విద్యాశాఖ ఆదేశించింది. పాఠశాల నోటీసు బోర్డు, వెబ్‌సైట్‌తో పాటు పాఠశాల విద్యాశాఖ పోర్టల్‌లోనూ పొందుపరచాలని స్పష్టం చేసింది. నిబంధనలు పాటించని పాఠశాలలకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని.. 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఫీజుల ప్రకటన ప్రదర్శించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని సూచించింది. ఈ మేరకు జిల్లా విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసింది.

## 'తెలంగాణ నీటి హక్కులను కాపాడండి'

- మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు
- కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు లేఖ
- తెలంగాణకు చట్టబద్ధంగా లభించిన నీటి హక్కులను పరిరక్షించేందుకు తక్షణమే జోక్యం చేసుకోవాలి
- రెండు రాష్ట్రాల మధ్య వివాదం కాదని, కేంద్ర ప్రభుత్వ నిర్ణయ ప్రక్రియ విశ్వసనీయత,
- ఈ ప్రాజెక్టులన్నీ నిర్దేశిత చట్టబద్ధ ప్రక్రియ పూర్తి చేసుకుని కేంద్ర అనుమతులు పొందాయి
- రెండో అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో అంతర్ పరివాహక ప్రాంతాలకు నీటి మళ్లింపు



**తొలి సమయం హైదరాబాద్**

మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు లేఖ రాశారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014లోని సెక్షన్ 85 ప్రకారం తెలంగాణకు చట్టబద్ధంగా లభించిన నీటి హక్కులను పరిరక్షించేందుకు తక్షణమే జోక్యం చేసుకోవాలని కోరారు. జీఆర్ఎంబీ (గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు) నిర్వహించనున్న 18వ సమావేశ అజెండాలోని 18.3.1, 18.3.6, 18.3.11 అంశాలను వెంటనే ఉపసంహరించాలంటూ కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధంగా ఆమోదించిన తెలం గాణ ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల అనుమతులను తిరిగి సమీక్షించే ప్రయత్నమే ఈ అజెండా అంశాల ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. ఇది కేవలం రెండు రాష్ట్రాల మధ్య వివాదం కాదని, కేంద్ర ప్రభుత్వ నిర్ణయ ప్రక్రియ విశ్వసనీయత, చట్టబద్ధతకు సంబంధించిన అంశమని హరీశ్‌రావు స్పష్టం చేశారు. తెలంగాణకు చెందిన ఆయా సాగునీటి ప్రాజెక్టులకు కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) సాంకేతిక సలహా కమిటీ (టీఏసీ), కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ అన్ని సాంకేతిక, జలవిజ్ఞాన, ఇంజినీరింగ్, పర్యావరణ, చట్టపరమైన అంశాలను సమగ్రంగా పరిశీలించిన తర్వాతే అనుమతులు మంజూరు చేశాయని గుర్తు చేశారు.

# ధర్నా అంటే హద్దులు దాటిన ఆరోపణలు, బెదిరింపులా...!

- నిరసనలు ధర్నాలు ప్రతిపక్షాలు ప్రజల పక్షాన ప్రతిపక్షాలు, చేస్తుంటాయి, అధికార పార్టీవాళ్లు ధర్నాలు చేయడం ఏమిటని,విస్తుపోతున్న విపక్షాలు
- సంబంధిత అధికారి ఛాంబర్ ముందు బెదిరిస్తూ... బ్లాక్ మెయిల్ చేస్తూ, ఆమె నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని మాట్లాడిన మాటల వెనుక ఎవరి ధైర్యం దాగి ఉందో అని వినపడుతున్న ప్రశ్నలు...

సమాజంలో జరిగే అవినీతి దోపిడి, సంక్షేమ పథకాల పంపిణీ వ్యవస్థ, రైతు సమస్యలు, మహిళల సమస్యలను పరిష్కార దిశగా నిరసనలు ధర్నాలు చేస్తుంటాయి అవి చట్టబద్ధమైన రూపాలు, ఏకాభిప్రాయ సాధన దిశగా ఉంటాయి, కానీ విభేదాలకు, బెదిరింపులకు , జులూమ్ కు దారి తీయని ప్రజాస్వామ్య ప్రక్రియ, వాటిని నిరసన కారులు సద్వినియోగం చేసుకోవడం అనవాయితీ.. కానీ అందుకు విరుద్ధంగా హద్దులు మీరి కలెక్టరేట్ లో ప్రధాన ద్వారం దాటి జిల్లా అధికారి ఛాంబర్ కు ఆనుకోని ఆమెను (అధికారిణి) ని తులనాడుతూ.. ఆమె కెరీర్ పై నేరారోపణలు చేస్తూ బెదిరిస్తూ, బ్లాక్ మెయిల్ చేస్తూ చేసిన అకృత్యానికి ధర్నా అని పేరు పెట్టి, హుకుం జారీ చేసిన సంఘటన, గురువారం మధ్యాహ్నం కలెక్టర్ ఆఫీసులోని డిసిఓ చాంబర్ ముందు చోటు చేసుకున్నది

**తొలి సమయం మహబూబాబాద్ ప్రధాన ప్రతినిధి ఆగస్టు 7:**

వివరాల్లోకి వెళితే.. బయ్యారం పిఎసిఎస్ మాజీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి పదవీకాలం ముగిసింది.. అతను చైర్మన్ పదవిలో కొనసాగినంత కాలం. నిబంధనలకు ( మెండేటరి)విరుద్ధంగా దొడ్డిదారిలో పిఎసిఎస్ చైర్మన్ గా కొనసాగుతున్నాడని ఆరోపణలు ఉన్నాయి, పిఎసిఎస్ చైర్మన్ గా బయ్యారం మండలంలో రెవెన్యూ రికార్డుల ప్రకారం అతని వ్యవసాయ భూమి ఉండాలి ,కానీ లేదు అని లీగల్ గా ఆధారాలతో సహా నిర్ధారణ అయ్యింది.. వాస్తవానికి అతని పదవి కాలం ముగిసింది అనేది గమనార్హం.. మళ్ళీ ఎన్నికలు అయ్యేవరకు మాజీ చైర్మన్ కొనసాగడం ఆనవాయితీ కానీ అతని ఉందబడే ప్రాథమిక సభ్యత్వం అక్రమం అని కూడా విచారణ లో తేలింది,అందులో భాగంగా రైతుల నుండి మాజీ చైర్మన్ కు తిరిగి అవకాశం ఇవ్వరాదని ,మండల రైతుల నుండి అధికారుల పై వత్తిడి పెరిగింది అని తెలుస్తోంది,కారణంగా... జిల్లా అధికారి తన పరిధిలోని అన్ని కోణాల నుండి విచారణ చేసింది.. సొసైటీ లోని






అన్ని అర్హతలు ఉన్న ఓ డైరెక్టర్ ను తాత్కాలిక చైర్మన్ గా నియామకం చేసింది.. అందుకు నిరసనగా చేసిన ధర్నా దారుణం...

**ఛాంబర్ ముందు ధర్నా లాంటి బెదిరింపులు..**

ప్రజాస్వామ్య విరుద్ధ మాటలకు నిదర్శనంగా నిలుస్తున్న బయ్యారం పిఎసిఎస్ మాజీ చైర్మన్ మాటలు ఇలా ఉన్నాయి.. చైర్మన్ ను మార్చడానికి తీసుకున్న నిర్ణయాలు వెనక్కి తీసుకోవాలి, వీరు ఇదివరకు ఎక్కడ డ్యూటీ చేశారో, వీరిపై ఇలాంటి ఎంక్వయిరీలు నడిచాయో మాకు మొత్తం తెలుసు అంటూ ప్రత్యక్షంగా.. ఛాంబర్ లో కూర్చున్న జిల్లా అధికారికి వినపడే విధంగా మాట్లాడడం ఏ రకమైన సంస్కారం అనే ప్రశ్నలు ఉత్పన్న మౌతున్నాయి.. కనుక వెంటనే జిల్లా అధికార యంత్రాంగం చట్ట పరమైన చర్యలు తీసుకోవడం సంప్రదాయం, వేచి చూడాల్సిందే దేనిపై చట్టపరమైన చర్యలు ఎలా ఉంటాయో....



## 'ప్రాధాన్యత తగ్గించడం సరికాదు'

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ లేఖ
- తెలంగాణ సంస్కృతి, అస్తిత్వానికి వెన్నెముకగా నిలిచిన చేనేత కార్మికులు
- కాంగ్రెస్ పాలనలో పరిస్థితి తీవ్రంగా దిగజారిందని ఆందోళన
- కేసీఆర్ నాయకత్వంలో అమలైన 'నేతన్న బీమా', 'నేతన్నకు చేయూత'
- ఎన్నికల ముందు కాంగ్రెస్ చేనేత కార్మికులకు ఇచ్చిన హామీల్లో ఒక్కటీ అమలు కాలేదు
- అన్ని పథకాలను పునరుద్ధరించి నేతన్నలకు భరోసా కల్పించాలి
- చేనేత కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే విధానాలు అమలు చేయాలి
- బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో దేశంలో ఎక్కడా లేని విధంగా చేనేత రంగానికి అనేక సంక్షేమ కార్యక్రమాలు
- ఒక్కో కార్మికుడికి ప్రీమియం ప్రభుత్వమే భరించింది

# ఆందోళన వద్దు.. మీకు నేనున్నా

- ఎన్డీఏలో ఇటీవల చేరిన ఎంపీలకు ప్రధాని మోదీకు సూచనలు
- పార్లమెంట్ సమావేశాలకు ముందు అల్పాహారం
- సందర్భంగా 45 మంది ఎంపీలతో దాదాపు గంట పాటు సమావేశం
- 'కొత్త పార్టీ అని ఆందోళన చెందొద్దు. మీకు నేనున్నాను.
- ఎన్డీఏ కుటుంబంలో ప్రతి వ్యక్తికి గౌరవం, రాజకీయాల్లో అవకాశం ఇస్తాం
- ఎంపీలు తమ రాష్ట్రాల అభివృద్ధికి కృషి చేయాలి
- తద్వారా దేశం కూడా అభివృద్ధి చెందుతుంది
- ఏ అభివృద్ధి పని కోసమైనా నేరుగా పీఎంఓను సంప్రదించవచ్చు
- ప్రజలు, యువతకు నిరంతరం అందుబాటులో ఉంటూ..
- ఎంపీలు అందరినీ వ్యక్తిగతంగా పలకరించిన ప్రధాని..





## ఆ పిటిషన్లలో శిక్ష విధిస్తే ఐఏఎస్ సందీప్ కుమార్ జీవితకాలం జైల్లోనే..

- జులై 10న విచారణకు హాజరుకాకపోవడంతో సందీప్ కుమార్ సుల్తానియాపై హైకోర్టు బెయిలబుల్ వారెంట్ జారీ
- ఆయనే హాజరవుతానని హామీ ఇస్తే రూ.5వేల వ్యక్తిగత పూచీకత్తు తీసుకోవాలి
- సందీప్ కుమార్ శుక్రవారం హైకోర్టు ఎదుట విచారణకు హాజరు
- అధికారులను హైకోర్టుకు పిలిపించడం మాకూ బాధగానే ఉంది.
- సందీప్ కుమార్‌పై ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్నప్పుడు ఎన్నో కోర్టు ధిక్కరణ పిటిషన్‌లు ఉన్నాయి.
- ఆ పిటిషన్లలో శిక్ష విధిస్తే జీవితకాలం ఆయన జైల్లోనే ఉండాల్సి వస్తుంది.
- ప్రభుత్వ తప్పుల వల్ల అధికారులు కోర్టు ధిక్కరణ పిటిషన్లు ఎదుర్కోవాల్సి వస్తోంది.
- రైతు బంధు పథకం ఎంతో మంచి పథకమే అయినప్పటికీ అందులో కోటీశ్వరులు కూడా లబ్ధిపొందుతున్నారు.
- ఎంతో మంది అనర్హులు ఉచిత పథకాలు పొందుతున్నారు. అర్హులకు మాత్రమే ప్రభుత్వ పథకాలు అందాలి'

# జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో భాజపా ఒంటరిగా పోటీ

- బీజేపీ తెలంగాణ చీఫ్ రామచందర్‌రావు
- రాష్ట్రంలో పార్టీ నేతల మధ్య విభేదాలు లేవు
- దిల్లీలో పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్‌తో భేటీ
- జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తాం.
- కీలక నేతలు మా పార్టీలో చేరేందుకు సమయం కోసం వేచి చూస్తున్నారు.
- భాజపాలో కొత్త, పాత నేతలు అనే తేడా లేదు.
- తెలంగాణ ప్రభుత్వంలో అవినీతి పెరిగిపోయింది

దిల్లీ: జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో ఎవరితోనూ పొత్తులు ఉండవని తెలంగాణ చీఫ్ రామచందర్‌రావు స్పష్టం చేశారు. రాష్ట్రంలో పార్టీ నేతల మధ్య విభేదాలు లేవని.. భేదాభిప్రాయాలు మాత్రమే ఉన్నాయన్నారు. దిల్లీలో పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్‌తో భేటీ అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. "తెలంగాణలో భాజపా ఎవరితోనూ పొత్తులు పెట్టుకోదు. జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తాం. కీలక నేతలు మా పార్టీలో చేరేందుకు సమయం కోసం వేచి చూస్తున్నారు. భాజపాలో కొత్త, పాత నేతలు అనే తేడా లేదు. తెలంగాణ ప్రభుత్వంలో అవినీతి పెరిగిపోయింది. అందరూ కలిసి పోరాటం చేయాలని నితిన్ నబీన్ దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి రోడ్ మ్యాప్ తయారు చేయాలని ఆదేశించారు. పార్టీని బలోపేతం చేస్తున్నాం.

## వేలాది కుటుంబాలకు జీవనాధారంగా ఉన్న చేనేతను బ్రతికించాలి

- చేనేత వస్త్రాలను ప్రోత్సహించి కార్మికుల ఆర్థికాభివృద్ధికి అండగా నిలవాలి
- టీపీపీఎస్ జిల్లా అధ్యక్షుడు చిలుకమారి వెంకటేశ్వర్లు




**తొలి సమయం మహబూబాబాద్, ఆగస్టు 7:**
చేనేత కార్మికుల సంక్షేమం, ఆర్థికాభివృద్ధికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని, చేనేత కార్మికులు తమ శ్రమతో తయారు చేసే వస్త్రాలను కొనుగోలు చేసి వినియోగించడం ద్వారా వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలని టీపీపీఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు చిలుకమారి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. చేనేత రంగం బతికితేనే దానిపై ఆధారపడిన వేలాది కుటుంబాలకు జీవన భరోసా ఉంటుందని అన్నారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మహబూబాబాద్ పట్టణంలోని పద్మశాలి టౌన్ కమ్యూనిటీ హాల్‌లో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సామాజికవర్గానికి చెందిన నాయకులు, సంఘ ప్రతినిధులు, యువజన నాయకులు, సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిలుకమారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ...చేనేత కార్మికులు తమ చేతివృత్తినే నమ్ముకుని కుటుంబాలను పోషించుకుంటూ భారతీయ సంప్రదాయాన్ని తరతరాలుగా కొనసాగిస్తున్నారని తెలిపారు. ఆధునిక కాలంలో యంత్రాల ద్వారా తయారయ్యే వస్త్రాలతో చేనేత రంగం తీవ్ర పోటీని ఎదుర్కొంటోందని, దీంతో అనేక కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని అన్నారు. చేనేత కార్మికుల శ్రమకు తగిన గుర్తింపు, ఆదాయం లభించాలంటే చేనేత వస్త్రాలకు మార్కెట్ పెరగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి వినియోగించేందుకు ముందుకు రావాలని కోరారు. చేనేత వస్త్రాలకు ప్రజల ఆదరణ పెరిగితే కార్మికులకు నిరంతర ఉపాధి లభించడంతో పాటు వారి కుటుంబాల ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని తెలిపారు. చేనేత అనేది కేవలం ఒక వృత్తి మాత్రమే కాదని, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే జీవన విధానమని అన్నారు. చేనేత రంగాన్ని కాపాడేందుకు ప్రభుత్వం, ప్రజలు, సామాజిక సంఘాలు సమష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

### స్వదేశీ ఉద్యమ స్ఫూర్తితో చేనేత దినోత్సవం

1905 ఆగస్టు 7న స్వదేశీ ఉద్యమం ప్రారంభమైన సందర్భంగా జాతీయ చేనేత దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని వెంకటేశ్వర్లు తెలిపారు ఈ కార్యక్రమంలో టీపీపీఎస్ జిల్లా అధ్యక్షుడు చిలుకమారి వెంకటేశ్వర్లు, మహబూబాబాద్ టౌన్ అధ్యక్షుడు గద్దె రవి, గౌరవ అధ్యక్షుడు అనుముల వెంకటేశ్వర్లు, ముల్క కృష్ణమూర్తి, బొమ్మ వెంకటేశ్వర్లు, జిల్లా యువజన అధ్యక్షుడు అనుముల సిద్ధార్థ, చలమల్ల నారాయణ, డాక్టర్ పరికిపండ్ల అశోక్, టౌన్ జనరల్ సెక్రటరీ కూరపాటి శ్రీనివాస్, రాపాక కృష్ణ, జాడల యాదగిరి, బొమ్మ వెంకటేశ్వర్లు, కూషాడి కరి మండలం అందె భాస్కర్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ హాస్టల్ విద్యార్థినులకు ప్లేట్లు ,బెడ్షీట్లు పంపిణీ



**తొలి సమయం: కేసముద్రం/ (మహబూబాబాద్), ఆగస్టు 7:**
జిల్లాలోని కేసముద్రం మండలం కల్వల మోడల్ స్కూల్ బాలికల హాస్టల్ విద్యార్థినులకు శుక్రవారం జిసిడిఓ వై. గాయత్రి ఆధ్వర్యంలో ప్లేట్లు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిసిడిఓ గాయత్రి,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పీ. నవీన్ విద్యార్థులను నిర్దేశించి మాట్లాడుతూ క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ప్రభుత్వానికి, మోడల్ స్కూల్ కు, మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు. చదువుతోపాటు మీలో ఉన్న సృజన సృజనాత్మకతను ప్రపంచానికి తెలియజేయాలని విద్యార్థినులకు వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు సురేందర్, హాస్టల్ ఏఎన్ఎం మమత, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఎన్ఎంఎస్ పరీక్షకు అర్పణపల్లి విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

**విద్యతోనే భవిష్యత్తు.. గంధం భరత్**



**తొలి సమయం; కేసముద్రం/ (మహబూబాబాద్), ఆగస్టు 7:**
కేసముద్రం ఆగస్టు విద్య మనిషి జీవితాన్ని మలుస్తుంది. విద్య ఒక్కటే పేదరికాన్ని పారద్రోలే ఆయుధం. గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా ఉన్నతంగా ఎదిగి దేశానికి,సమాజానికి ఉపయోగపడే పౌరులుగా తయారవ్వాలంటే చిన్నప్పటి నుంచే కష్టపడి చదవాలి" అని ఆర్టీఐ కార్యకర్త గంధం భరత్ అన్నారు. కేసముద్రం మండలం అర్పణపల్లి ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు త్వరలో నిర్వహించనున్న నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షకు సంబంధించిన అధ్యయన పుస్తకాలను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ స్కాలర్‌షిప్ అనేది కేవలం డబ్బు మాత్రమే కాదు. ఇది విద్యార్థుల ఉన్నత చదువులకు




ప్రభుత్వం ఇచ్చే గుర్తింపు. ఈ పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ప్రతి సంవత్సరం ఆర్థిక సహాయం అందుతుంది. దీంతో పేద, మధ్యతరగతి విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులు లేకుండా ఇంజినీరింగ్, డిగ్రీ, ఇతర ఉన్నత విద్యలు చదవడానికి అవకాశం ఉంటుంది" అని వివరించారు. అర్పణపల్లి గ్రామం నుంచి ఎక్కువ మంది విద్యార్థులు ఈ పరీక్షలో సెలెక్ట్ అయ్యి గ్రామానికి,పాఠశాలకు,తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలి. రోజూ 2 గంటలు క్రమంగా సాధన చేస్తే విజయం తథ్యం" అని ఆకాంక్షించారు. పాఠశాల ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి,మోడల్ టెస్టులు పెట్టి పరీక్షకు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు నరసింహరాజు ఉపాధ్యాయులు ప్రణయ్,శ్రీను, నరసింహ స్వామి, రమేష్, సురేష్,బి. విజయ్ మోడెం రాజు,చిట్టె కుమార్, వార్డ్ నెంబర్లు గంధం ఉపేంద్ర వెంకన్న గంధసిరి సంతోష్,చిట్టె అశోక్ మోహన్, నరేష్‌తో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

# రైస్‌మిల్లర్ల భారీ కుంభకోణం

- అక్రమాల కోసమే మిల్లుల ఏర్పాటు...
- ప్రభుత్వానికి 14 కోట్లు ఎగనామం..
- పరారీలో రైస్ మిల్లర్లు...
- గాలింపు చేపట్టిన పెబ్బేరు పోలీసులు







**తొలి సమయం పెబ్బేరు ఆగస్టు 7**
వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలోని రైస్ మిల్లర్ల చేతివాటం పతాకస్థాయికి చేరుకున్నది. సీఎంఆర్(కస్టమ్ మిల్లింగ్ రైస్) ధాన్యం విషయంలో అధికారులు కఠినంగా వ్యవహరించినప్పటికీ కొంతమంది మిల్లర్లు అక్రమాలకు పాల్పడుతున్నారు. రైస్‌మిల్లర్ల భారీ కుంభకోణం బట్టబయలైంది. ఈ కేసులో తీగలాగితే రూ.14 కోట్లకు పైగా స్కాం బయటపడింది. 14 కోట్ల మేర ప్రభుత్వానికి కట్టాల్సిన బకాయిలకు ఎగనామం పెట్టడంతో అధికారులు రైస్ మిల్లర్లపై కేసులు నమోదు చేశారు.. దీంతో పోలీసులు రైస్ మిల్లు చుట్టూ తిరుగుతూ మిల్లుల యజమానుల కోసం గాలింపు చేపట్టారు.. కేసు నమోదు విషయం తెలుసుకొని రైస్ మిల్లర్ల యజమానులు ఫోన్లు స్విచ్ ఆఫ్ చేసి ఎవరికీ దొరకకుండా రైస్ మిల్లర్లు పరారీలో ఉన్నారు.. ఈ ఘటన వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలో చోటుచేసుకుంది.. వివరాల్లోకి వెళితే పెబ్బేరు పట్టణ శివారులోని జాతీయ రహదారిపై ఉన్న సాయి గోపాల్ ఇండోటెక్ రైస్ మిల్లు లో 2022-23 సంవత్సరానికి సంబంధించి రబీ సీజన్ లో 4806 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ దాన్యం నిలువ చేసుకోగా దానికి సంబంధించిన రూ.14,82,76,644 లను ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉండగా నేటి వరకు మిల్లు యజమానులు చెల్లించలేదు. దీనిపై హైదరాబాద్ విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్, వనపర్తి జిల్లా సివిల్ సప్లై అధికారులు జూలై 27న రైస్ మిల్లులో సోదాలు జరపగా 780 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే చూపిస్తున్నారు .ఇంకా 4021 మెట్రిక్ టన్నుల ధాన్యం స్వాహా చేసినట్లు గుర్తించారు.. దీంతో సోదాలు జరిపిన ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్లు పూర్తి నివేదికతో వనపర్తి జిల్లా సివిల్ సప్లై మేనేజర్ కు నివేదిక అందజేశారు. వనపర్తి సివిల్ సప్లై డీఎం. ఆంజనేయులు గురువారం పెబ్బేరు పోలీస్ స్టేషన్ లో పిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకునేందుకు రైసు మిల్లు వద్దకు, వారి ఇళ్ల వద్దకు వెళ్లి తనిఖీ చేశారు. కానీ ఈ విషయం ముందే తెలుసుకున్న మిల్లర్లు ఫోన్లు, స్విచ్ ఆఫ్ చేసి పరారీలో ఉన్నారు.

### అక్రమాల కోసమే మిల్లుల ఏర్పాటు...

పెబ్బేరు మండలంలోని మిల్లుల యాజమాన్యంతో కుమ్మక్కై జిల్లాకు చెందిన కొందరు బడా వ్యాపారులు అక్రమాల కోసమే కొత్తగా రైస్ మిల్లులను ఏర్పాటు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. జూలై 27న నిర్వహించిన తనిఖీల్లో పెద్ద ఎత్తున ధాన్యాన్ని పక్కదారి పట్టించిన పెబ్బేరు మండలంలోని సాయి గోపాల్ ఇండోటెక్ రైస్ మిల్లులో సీఎంఆర్ ధాన్యం కేటాయింపులో గల లొసుగులపై పూర్తిస్థాయిలో అవగాహన ఉన్న సదరు యాజమాన్యం.. ధాన్యం డబ్బులను దండుకునేందుకే మిల్లులను ఏర్పాటు చేసినట్లు చెబుతున్నారు. మిల్లులను ఏర్పాటు చేసి ఇంత పెద్ద ఎత్తున ధాన్యాన్ని తరలించడంపై అనుమానాలు తలెత్తుతున్నాయి. దాదాపు రెండు నుంచి మూడు కోట్లు పెట్టుబడి పెట్టి మిల్లులను ఏర్పాటు చేస్తున్న వ్యాపారులు.. సీఎంఆర్ ధాన్యాన్ని తీసుకుని బియ్యాన్ని ఇవ్వకుండా ప్రభుత్వానికి కోట్ల రూపాయలను ఎగవేస్తున్నారు. అధికారులు సదరు మిల్లులను సీజ్ చేసినా దాని యజమానులు పెద్దగా పట్టించుకోవడం లేదు. మిల్లు విలువ కంటే తరలించిన ధాన్యం విలువ పదింతలు ఉండడంతో ఈ అక్రమ దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతున్నది. నాలుగేళ్లుగా జిల్లాలోని కొంత మంది మిల్లర్లు పెద్ద ఎత్తున అవకతవకలకు పాల్పడుతున్నప్పటికీ వారిపై నామమాత్రపు చర్యలే తప్ప కఠిన చర్యలు లేకపోవడంతో అక్రమాలకు మరింత ఆస్కారమిస్తున్నదని చెబుతున్నారు. ఇటీవల సీఎంఆర్ విషయంలో అవకతవకలకు పాల్పడిన కొన్ని రైస్‌మిల్లులపై కేసులు నమోదు చేసినప్పటికీ పరిస్థితుల్లో మార్పు కనిపించడం లేదు. జిల్లాలో కొత్తగా రోజుకో రైస్‌మిల్ పుట్టుకొస్తూనే ఉన్నది. వాస్తవానికి ప్రతి సీజన్‌లో రైస్ మిల్లులకు సీఎంఆర్ ధాన్యం కేటాయించేటప్పుడు 10 శాతం బ్యాంకు గ్యారెంటీ తీసుకోవాలనే నిబంధన ఉన్నది. సంబంధిత అధికారులు అవేమి పట్టించుకోకుండా కొత్తగా ఏర్పాటు చేసిన మిల్లులకు ధాన్యాన్ని కేటాయించడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కొంతమంది అధికారులు మిల్లర్లతో అంటకాగడం వల్లనే వారు యథేచ్ఛగా అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి

## త్రిబుల్‌ఐటీ బాసరలో సీట్లు సాధించిన కల్వల విద్యార్థులకు ఘన సన్మానం

**తొలి సమయం; కేసముద్రం/ (మహబూబాబాద్), ఆగస్టు 7:**
జెడ్పీహెచ్ఎస్ కల్వల విద్యార్థులు త్రిబుల్‌ఐటీ బాసరలో సీట్లు సాధించడం పాఠశాలకు, గ్రామానికి గర్వకారణమని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంటా సంజీవరెడ్డి అన్నారు. "నేడు సాధించిన విజయం... రేపటి గొప్ప భవిష్యత్తుకు నాంది" అని పేర్కొన్నారు. మండ సహస్ర, బానోత్ నవ్య, బాదావత్ అనూషలు త్రిబుల్‌ఐటీ బాసరలో సీట్లు సాధించగా,తెలుగు మీడియంలో అత్యధిక మార్కులు సాధించిన భానోత్ సింధు, బోడ శిరీషలను అభినందించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన రిటైర్డ్ ప్రభుత్వ ఉపాధ్యాయులు జిలకర ఏకాంతం విద్యార్థులకు తలా రూ.1,000 నగదు బహుమతితో పాటు శాలువాలు, మెమొంటోలు అందించి ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గంటా సంజీవరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల విజయం వారి కృషి,తల్లిదండ్రుల సహకారం, ఉపాధ్యాయుల నిరంతర మార్గదర్శకత్వానికి నిదర్శనమన్నారు. ఈ విజయాలు భావితర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేల్పుల సుజాత రామచందర్, ఉపసర్పంచ్ పెద్దగాని రవి, వార్డు సభ్యుడు గంటా బాలకృష్ణారెడ్డి, గ్రామ పెద్దలు చింతనూరి వీరయ్య, పెరుమాండ్ల ఎల్లగౌడ్, ఉపాధ్యాయులు ఆర్.ఏకాంబరం, బి.సత్యనారాయణ, తండ సదానందం, వేముల నాగేందర్, మహంకాళి ఏకాంబరం, రాగి బిక్షపతి,వి.రాజేంద్రచారి, కొప్పుల



శంకర్, కే.పార్వతి, ఎం.డి.జుబేర్ అలీ, ఓడపల్లి రాము, కే.రాములు, జి.నాగరాజు, ఆవుల లింగయ్య, ఎస్.సునీల్, ఎస్.రాధాదేవి, గనే లక్ష్మి తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## ఎల్ నినో పరిస్థితుల్లో ఆరుతడి, కూరగాయల పంటల సాగు మేల

- "మహిళా సంఘాల సహకారంతో కూరగాయల సాగు విస్తీర్ణాన్ని పెంచాలి
- కూరగాయల సాగుతో నిత్య ఆదాయం

**తొలి సమయం మహబూబాబాద్, జూలై.07**
గౌరవ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ఐ.ఏ.ఎస్.,గారి ఆదేశాల ప్రకారం మహబూబాబాద్ జిల్లాలో 4000 ఎకరాలలో కూరగాయలు సాగు విస్తీర్ణానికి ప్రణాళిక సిద్ధం చేయడం జరిగింది. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమ శాఖ కార్యాలయంలో ఉద్యానవన శాఖ అధికారి జినుగు మరియన్న అధ్యక్షతన మండలాల సంబందిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారి మాట్లాడుతూ ఇప్పటి వరకు జిల్లాలో 524 ఎకరాల్లో మహిళా స్వయం సహాయ సంఘాల ద్వారా, వ్యవసాయ సహకారంతో



కూరగాయలు సాగును చేపట్టడం జరిగింది. ప్రస్తుత వానాకాలంలో అనుకూలంగా ఉన్న టమాటా, వంగ, పచ్చి మిరప, బీర,సొర,కాకర, బోడ కాకర,బెండ, చిక్కుడు, ఆకుకూరలు, మొదలైన అన్ని రకాల కూరగాయలను సాగు చేస్తున్నారు. కురవి, డోర్నకల్, మరిపెడ ,చిన్నగూడుర్, నర్సింహులపేట, తొర్రూరు, దంతాలపల్లి, నెల్లికుదురు, మహబూబాద్, గూడూరు, కేసముద్రం, కొత్తగూడ, గంగారం, తదితర అన్ని మండలాల్లో జిల్లా వ్యాప్తంగా సాగు చేస్తున్నారు. కూరగాయ రైతులు ఆధునిక పద్ధతులు ( పందిరి సాగు , ట్రెల్లిస్ , ఎత్తు మడులు, మల్చింగ్ , బిందు సేద్యం, ఫారం పొండు ( నీటి కుంటలు – పంట కుంటలు) సేంద్రియ పద్ధతులు, నేచురల్ ఫార్మింగ్ , మార్కెటింగ్ , తదితర వాటిని రైతులు పాటించే విధంగా సన్నద్ధం చేయాలని తెలిపారు. రైతు రైతులకు ఎకరానికి లక్ష రూపాయలు ఆదాయం వస్తుంది. కనుక రైతులను కూరగాయల సాగు చేసే విధం గా అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఐకెపి ఇావీ శ్రీకాంత్, ఉద్యాన అధికారులు ాాజీ శాంతిప్రియదర్శిని,వీ స్రవంతి, కార్యాలయ సిబ్బంది జ్యోస్న, సుకన్య, రామకృష్ణ, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కేసముద్రం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా చిలువేరు సమ్మయ్య గౌడ్

**తొలి సమయం; కేసముద్రం/ (మహబూబాబాద్), ఆగస్టు 7:**
కేసముద్రం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా చిలువేరు సమ్మయ్య గౌడ్ నియమితులు అయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశానుసారం మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు భూక్య ఉమా జిల్లాలోని మండల అధ్యక్షులను ప్రకటించారు. కేసముద్రం మండల అధ్యక్షులుగా సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ను నియమించారు. అలాగే ఇనుగుర్తి మండల అధ్యక్షులుగా బైరు అశోక్ కుమార్ నియామకం జరిగింది. చిలువేరు సమ్మయ్య గౌడ్ గత కొంతకాలంగా సమ్మె గౌడ్ ఫౌండేషన్ స్థాపించి తన సొంత వనరులతో ఎన్నో కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తూ, చదువుకునే విద్యార్థులకు తోడ్పాటు అందిస్తూ, అనారోగ్యం,ప్రమాదాలు, కుటుంబ కష్టాలు ఇలా ఏ సమస్య వచ్చినా తనకు తోచిన విధంగా సహాయం చేస్తూ సమ్మయ్య గౌడ్ ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. అదేవిధంగా గత రెండు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడుతూ, పార్టీ నిర్వహించిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ముందుండి పనిచేస్తూ,నాయకులు-- కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి సమ్మయ్య గౌడ్ చేసిన కృషికి కాంగ్రెస్ పార్టీ నుండి నేడు తగిన గుర్తింపు లభించింది అని సమ్మె గౌడ్ అభిమానులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇంతకాలం ప్రజా సేవలో, కాంగ్రెస్ పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేసిన నాయకుడికి కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించడం ఆయన సేవలకు దక్కిన గుర్తింపు అని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి , మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ కి, మహబూబాబాద్ శాసనసభ్యులు భూక్య మురళి నాయక్ కి, డీసీసీ అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్ , అలాగే సమ్మయ్య గౌడ్ నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,



కార్యకర్తలు ధన్యవాదాలు తెలియజేశారు.

# ఓబీసీ రిజర్వేషన్ల ప్రదాత బీపీ మండల్ యాదవ్.

**మండల్ రిజర్వేషన్ డే సందర్భంగా ఘన నివాళులర్పించిన మల్లి బాబు యాదవ్.**



**తొలి సమయం, కామేపల్లి; ఆగస్టు, 07:**
ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్లు కల్పించడంలో కీలక పాత్ర పోషించిన బిందేశ్వర్ ప్రసాద్ మండల్ యాదవ్ స్ఫూర్తితోనే వెనుకబడిన వర్గాల జీవితాల్లో మార్పు వచ్చిందని డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు.మండల్ రిజర్వేషన్ డే సందర్భంగా కామేపల్లి మండలం పండితాపురంలో బీపీ మండల్ యాదవ్ చిత్రపటానికి మల్లిబాబు యాదవ్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1990 ఆగస్టు 7న అప్పటి ప్రధాని వి.పీ. సింగ్ హయాంలో ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్లు అమలులోకి వచ్చాయని తెలిపారు. బడుగు, బలహీన వర్గాలకు సమాన అవకాశాల కోసం జీవితాంతం పోరాడిన మండల్ యాదవ్‌ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ సంఘాల ప్రతినిధులు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి మెహందీ పోటీలు.

**ఆగస్టు 9న పోటీలు. సామాజిక స్పృహే ఇతివృత్తం.**





**తొలి సమయం, ఇల్లందు;ఆగస్టు, 07:**
ఇల్లందు. మహిళల్లోని సృజనాత్మకతను వెలికితీసి, వారిని ప్రోత్సహించేందుకు జ్యోతిర్మయి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి మెహందీ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ జ్యోతిర్మయి తెలిపారు. ఆగస్టు 9న స్థానిక సీఈఆర్ క్లబ్‌లో నిర్వహించే పోటీల్లో యువతులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. సామాజిక స్పృహపై అవగాహన కల్పించే మెహందీ డిజైన్లకు మాత్రమే పోటీలో అవకాశం ఉంటుందని తెలిపారు. విజేతలకు ప్రథమ బహుమతి రూ.10 వేలు, ద్వితీయ రూ.5 వేలు, తృతీయ రూ.3 వేలతో పాటు మెమొంటో, ప్రశంసాపత్రం అందజేయనున్నట్లు పేర్కొన్నారు. పాల్గొనే ప్రతి ఒక్కరికీ ప్రోత్సాహక బహుమతి ఉంటుందని తెలిపారు. పోటీలో పాల్గొనదలచిన వారు 6303285625 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు. విజేతలకు ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతుల మీదుగా బహుమతులు అందజేయనున్నట్లు వెల్లడించారు.

## ఇల్లందులపాడు చెరువు అలుగును పరిశీలించిన మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్.

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన.**



**తొలి సమయం, ఇల్లందు;ఆగస్టు, 07:**
గత రెండు రోజులుగా కురుస్తున్న ఎడతెరిపి వర్షాలతో ఇల్లందు పట్టణంలోని రెండో వార్డు పరిధిలో ఉన్న ఇల్లందులపాడు చెరువు అలుగు పోస్తుండటంతో మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ శుక్రవారం చెరువు ప్రాంతాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు.చెరువులోకి భారీగా వరదనీరు చేరడంతో అలుగు ప్రవహిస్తున్న ప్రాంతాలను పరిశీలించిన చైర్‌పర్సన్, సంబంధిత అధికారులతో మాట్లాడి పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. అలుగు ప్రవహిస్తున్న ప్రాంతాల్లో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అవసరమైతే హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రజలు చెరువు సమీపానికి వెళ్లకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు తెలిపారు. ఈ సందర్భంగా దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ మాట్లాడుతూ, ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా చెరువులో నీటిమట్టం గణనీయంగా పెరిగి అలుగు పోస్తోందన్నారు. ప్రజలు ఆసక్తితో అలుగు ప్రాంతాలను వీక్షించేందుకు వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా చిన్నారులు, యువకులు అలుగు ప్రవహిస్తున్న ప్రాంతాలకు వెళ్లకుండా కుటుంబ సభ్యులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. వర్షాల పరిస్థితిని మున్సిపల్ అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని, ప్రజల భద్రతే తమ ప్రాధాన్యత అని పేర్కొన్నారు. ఎలాంటి అత్యవసర పరిస్థితి తలెత్తినా వెంటనే స్పందించేలా అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. వర్షాలు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజలు అధికారుల సూచనలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

## 13వ వార్డులో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ విజయవంతం

**బీఎల్‌వోల సేవలు అభినందనీయం. కౌన్సిలర్ దండు సారయ్య.**



**తొలి సమయం, ఇల్లందు:ఆగస్టు, 07:**
ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన బీఎల్‌వోలు ఆదిలక్ష్మి, హైమావతిల సేవలు అభినందనీయమని 13వ వార్డు కౌన్సిలర్ దండు సారయ్య అన్నారు.ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం విజయవంతంగా పూర్తైన సందర్భంగా బీఎల్‌వోలు ఆదిలక్ష్మి, హైమావతిలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సారయ్య మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకుని తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఓటరు జాబితా సవరణ కార్యక్రమం విజయవంతం కావడంలో బీఎల్‌వోలు అంకితభావంతో పనిచేశారని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో వార్డు ప్రజలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# పీఆర్సీ, డీఏ ప్రకటించాలని యూఎస్‌పీసీ నిరసన

**నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరైన ఉపాధ్యాయులు.**



**తొలి సమయం, ఇల్లందు;ఆగస్టు, 07:**
పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ, డీఏను వెంటనే ప్రకటించాలని, సీపీఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ యూఎస్‌పీసీ ఆధ్వర్యంలో ఇల్లందు మండలంలోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయులను శ్రమదోపిడీకి గురిచేస్తూ ప్రభుత్వం పీఆర్సీ, డీఏ ప్రకటించడంలో జాప్యం చేస్తోందని ఆరోపించారు. సీపీఎస్‌ను పూర్తిగా రద్దు చేయాలని, అనారోగ్యంతో బాధపడుతున్న ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. వైద్య సదుపాయాలు సరిగా అందకపోయినా జీతాల నుంచి ముందుగానే హెల్త్ స్కీమ్ పేరుతో కోతలు విధించడం సరికాదని విమర్శించారు.ఈ నిరసనలో యూఎస్‌పీసీ జిల్లా కార్యదర్శి గుగులోతు భాగ్యరావు, ఇల్లందు మండల అధ్యక్షుడు భూక్య వెంకట్రాం, ప్రధాన కార్యదర్శి పాయం సర్వేశ్వరరావు, ఉపాధ్యక్షురాలు డీబీకే పూర్ణిమ, జిల్లా కౌన్సిలర్ డి. ఈశ్వర్, కే. కవిత తదితరులు పాల్గొన్నారు.ఈ నెల 12, 13 తేదీల్లో మండల తహసీల్దార్‌కు వినతిపత్రాలు సమర్పించనున్నట్లు, 19న జిల్లా, రాష్ట్ర కార్యవర్గ ర్యాలీతో పాటు ఆగస్టు 29న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

## వనపర్తి తిరుమలయ్య గుట్ట రోడ్డు ప్రమాదభరితం... ఎమ్మెల్యేకు ఐక్యవేదిక మరియూ భక్తుల వినతి.



**తొలి సమయం, వనపర్తి, ఆగస్టు 07**
తిరుమలయ్య గుట్ట రోడ్డు ప్రమాదభరితం. త్వరగా రిపేరు చేయించాలని ఎమ్మెల్యేకు ఐక్యవేదిక మరియూ భక్తుల వినతి. లేకుంటే ప్రమాదాలు జరిగే అవకాశం.డా" సతీష్ యాదవ్.ఈరోజు ఏడవ తారీకు యధావిధిగా భక్తులు ఏడుకొండలు ఎక్కి తిరుమలను స్వామిని దర్శించుకున్న తరువాత. అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డా"సతీష్ యాదవ్ కు భక్తులంతా రోడ్డు గురించి విన్నవించుకుంటే, మీ తరఫున ఎమ్మెల్యే గారికి విజ్ఞప్తి చేస్తానంటూ మాట్లాడుతూ,వచ్చేది శ్రావణమాసం ఈ మాసంలో దాదాపు 5 శనివారాలలో వేలాదిగా వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు కల్పించాలని, వారికి ప్రమాదాలు జరగకుండా.. పాడైపోయిన రోడ్డును వెంటనే వేయించాలని గౌరవ వనపర్తి ఎమ్మెల్యేను,మరియు ఎంపీని కోరారు.ఎందుకంటే చుట్టుపక్కల గ్రామాల్లో ఉండే ప్రజలు మరియు వనపర్తి పట్టణ ప్రజలు ఆటోలలో, కార్లలో, ట్రాక్టర్ లలో, మరియు బైక్ లపై తిరుమల గుట్టకు వస్తారు. కానీ రోడ్డు మొత్తం పాడై గుంతలు ఏర్పడి ప్రయాణానికి ఇబ్బందికరంగా అయినది కనుక వెంటనే రిపేర్ చేయిస్తూనే ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని లేకుంటే ఏదైనా ప్రమాదాలు జరిగి అసౌకర్యం కలిగిస్తాయని, వెంటనే రోడ్డు రిపేరు చేయాలని ముక్తకంఠంతో అందరు కోరారు.ఈ కార్యక్రమంలో టెంపుల్ కమిటీ మరియు ఏడవ తారీఖు వచ్చే భక్తులు పాల్గొన్నారు.

# నూతన మండల కుమ్మరి మహిళా కమిటీ ఎన్నిక



**తొలి సమయం, వనపర్తి , ఆగస్టు 07**
కుమ్మరవృత్తిలో మహిళల పాత్ర చాలా కీలకం కుమ్మర సంఘం జిల్లా అధ్యక్షులు సూగురు రాములు ఘణపురం మండలశీ కుమ్మర నూతన మండల మహిళ కమిటీని కుమ్మర సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షులు రాము ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది.నూతన కుమ్మర ఘణపురం మండలం మహిళా కమిటీ అధ్యక్షురాలుగా లక్ష్మీ, ప్రధాన కార్యదర్శిగా పుష్పలత, గౌరవ అధ్యక్షురాలుగా లక్ష్మి, కోశాధికారిగా గీతాంజలి, ప్రచార కార్యదర్శిగా భవ్య నూతన కమిటీలో 15 మందికి చోటు కల్పిస్తూ మహిళా కమిటీని ఏకీగ్రీవంగా ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా కుమ్మర సంఘం జిల్లా అధ్యక్షులు సూగురు రాములు మాట్లాడుతూ,, రాష్ట్రవ్యాప్తంగా గ్రామ దేవతల వద్ద పూజారులుగా ఉన్న కుమ్మరులకు ప్రభుత్వం జీవోను విడుదల చేసి ధూప దీప నైవేద్య వసతులు ఏర్పాటు చేసి పదివేల జీతం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, జిల్లాకు ఒక ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేసి వృత్తిదారులకు ఆధునిక పరికరాలు ఇచ్చి వృత్తిని కాపాడాలని కోరారు, కుండలు తయారు చేసే పనిలో మహిళల పాత్ర కూడా చాలా గొప్పదని అన్నారు, ప్రభుత్వాలు మహిళల కష్టాలను చూసిన ఎలక్ట్రానిక్ కుల సామాగ్రిని ఉచితంగా అందజేయాలని ప్రభుత్వాన్ని కోరారు, కుమ్మర్లను బీసీ బీ నుండి బీసీఏలోకి చేర్చాలని అన్నారు, ప్రభుత్వాలు కల్పిస్తున్న సంక్షేమ పథకాల్లో కుమ్మర్లకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి సంక్షేమ పథకాలు అందించాలని అన్నారు, ప్రభుత్వాలు కుమ్మర ఆతుకూరి మొల్లమంబ గారి వర్ధంతి లను అధికారికంగా నిర్వహించాలని కోరారు, ఆతుకూరి మొల్లమంబ కవయిత్రి జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాలలో చేర్చాలని అన్నారు, నూతన మండల కమిటీని రాష్ట్ర కమిటీ సభ్యులకు పరిచయం చేస్తూ సన్మానించారు, ఈ జిల్లాలో ఉన్న కుమ్మర మహిళలందరూ ఐక్యంగా సమస్యల పరిష్కారం కోసం జరిగే ఉద్యమాల్లో పాల్గొనాలని అన్నారు, ఈ కార్యక్రమం విజయవంతం చేసిన గణపురం కుమ్మరుల సంఘ 82 సభ్యులను రాష్ట్ర కమిటీ నాయకులు సన్మానించి అభినందనలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా నాయకురాలు బొడ్డుపల్లి అలివేలమ్మ, సుగురు లక్ష్మి, ఘనపురం కుమ్మర సంఘ మండల అధ్యక్షుడు శ్రీను, కార్యదర్శి రఘు, కోశాధికారి వెంకటేశు ఉపాధ్యక్షులు యాదయ్య, వెంకటయ్య, సీనియర్ నాయకులు తిరుమలేష్, నాయకులు చంద్రశేఖర్, నరేష్, నవీన్, శివ తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు


# దంతాలపల్లి మండలం కుమ్మరికుంట్ల చెరువు లీజుపై వివాదం

**డీఎఫ్‌వోకు మత్స్యకారుల వినతిపత్రం**



**తొలి సమయం - దంతాలపల్లి; ఆగస్టు 07;**
దంతాలపల్లి మండలం కుమ్మరికుంట్ల గ్రామంలోని పెద్ద చెరువు లీజు విషయంలో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ గ్రామ మత్స్య సహకార సంఘ సభ్యులు శుక్రవారం జిల్లా మత్స్యశాఖ అధికారి కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. గ్రామంలోని మత్స్యకారుల జీవనాధారం అయిన చెరువును మత్స్య సహకార సంఘానికి కేటాయించకుండా కొందరి స్వార్థ ప్రయోజనాల కోసం కాంట్రాక్టర్‌కు లీజుకు ఇచ్చారని వారు ఆరోపించారు. దీనివల్ల సంఘ సభ్యులు తీవ్రంగా నష్టపోతున్నామని పేర్కొన్నారు.ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న ఉచిత చేప పిల్లల పంపిణీ పథకాన్ని కూడా కొందరు వ్యక్తులు తమ స్వప్రయోజనాల కోసం దుర్వినియోగం చేస్తున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. దీనివల్ల ప్రభుత్వ నిధులు వృథా అవుతున్నాయని, అసలైన లబ్ధిదారులకు న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువు లీజు ప్రక్రియలో నిబంధనలు పాటించలేదని, ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ చేపట్టాలని వారు కోరారు. అక్రమాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు చెరువును మత్స్య సహకార సంఘానికి అప్పగించాలని డిమాండ్ చేశారు. మత్స్యకారుల హక్కులను పరిరక్షించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు దుర్వినియోగం కాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా మత్స్యశాఖ అధికారులను విజ్ఞప్తి చేశారు.





## మరిపెడ కాంగ్రెస్‌కు కొత్త సారథులు.. మండల, పట్టణ అధ్యక్షుల నియామకం




**తొలి సమయంమరిపెడ, ఆగస్టు 7:**
కాంగ్రెస్ పార్టీ నూతన మండల, పట్టణ అధ్యక్షుల పేర్లను శుక్రవారం విడుదల చేశారు. పీసీసీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు, డీసీసీ అధ్యక్షురాలు డాక్టర్ భుక్యా ఉమా మురళి నాయక్ ఆమోదంతో డోర్నకల్ నియోజకవర్గంలోని పలు మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులను నియమించారు.డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ నాయకత్వంలో పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు నూతనంగా నియమితులైన అధ్యక్షులు సమన్వయంతో పనిచేయాలని కాంగ్రెస్ శ్రేణులు ఆకాంక్షిస్తున్నాయి.ఇందులో భాగంగా మరిపెడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా గుగులోత్ రవి నాయక్, మరిపెడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బానోత్ రామ్‌లాల్, చిన్నగూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎం. వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. నూతన అధ్యక్షులు గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని పార్టీ నాయకత్వం సూచించింది. నూతనంగా నియమితులైన నాయకులకు స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



**తొలి సమయం మరిపెడ ఆగస్టు 7**
మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని ఐదవ వార్డ్ బోడ అమ్రు నాయక్ తండాలోనీ అంగన్వాడి కేంద్రంలో సంయుక్తంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను సూపర్వైజర్ రాజ్యలక్ష్మి ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐదవ వార్డు కౌన్సిలర్ బోడ భాస్కర్ బిఆర్ఎస్ నాయకులు బోడ రెడ్డి హాజరై చిన్నపిల్లలకు అన్నప్రసాన్న అక్షరాభ్యాసాలు ఘనంగా నిర్వహించారు అనంతరం గర్భిణీ స్త్రీలకు బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి తల్లి తన బిడ్డకు జన్మనిచ్చిన గంటలోపే ముర్రుపాలు త్రాగించాలన్నారు తల్లిపాలు శిశువుకు అమృతం లాంటివన్నారు తల్లిపాలు శ్రేష్టమైన పోషక విలువలు కలిగినవి అన్నారు పిల్లలను బలంగా ఉంచడానికి అవి ఎంతో ఉపయోగపడతాయి అన్నారు పుట్టిన బిడ్డకు కనీసం 6 నెల వరకు తల్లిపాలు మాత్రమే తాగించాలని అన్నారు తల్లిపాలు పొందడంపై ప్రతి శిశువుకు హక్కు అని ప్రతి తల్లి తన మాతృత్వాన్ని మాతృ బాధ్యతను గుర్తించి పిల్లలకు తల్లిపాలు అందించాలన్నారు ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి తల్లిపాలు ఎంతో దోహదపడతాయన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు లక్ష్మి రాధ శివకుమారి కలమ్మ జయమ్మ ఆశ వర్కర్ జ్యోతి పిల్లల తల్లిదండ్రులు హాజరయ్యారు

## రాజకీయ ఉనికి కోసమే బీఆర్ఎస్ విమర్శలు..

జూరాల ప్రాజెక్టుకు నీటి విడుదల అంశంపై బీఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలు పూర్తిగా రాజకీయ ప్రేరేపితమని.. జూరాల ద్వారా ప్రాజెక్టులను నింపుతున్నామని మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడించారు. సెక్రెటేరియట్‌లో శుక్రవారం మీడియాతో మాట్లాడారు. దేశవ్యాప్తంగా ఎల్‌నినో ప్రభావం కారణంగా వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని మంత్రి తెలిపారు. ఆల్మట్టి, జూరాల నుంచి నెట్టెంపాడు, భీమా, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులకు అధికారులు ప్రణాళిక ప్రకారమే నీటిని విడుదల చేస్తున్నారని చెప్పారు.సీఎం రేవంత్‌రెడ్డి సొంత జిల్లాకు నీళ్లు ఇవ్వడం లేదన్న బీఆర్ఎస్ ప్రచారం పూర్తిగా అసత్యమన్నారు. ఎగువ ప్రాంతాల్లో వర్షాలు కురిసే కొద్దీ జూరాలతోపాటు ఇతర ప్రాజెక్టులకు నీటి ప్రవాహం పెరుగుతుందని.. వచ్చిన ఇన్‌ఫ్లో ఆధారంగా అధికారులు నీటి విడుదల నిర్ణయిస్తారని వివరించారు. కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, కోయిల్‌సాగర్ వంటి ప్రాజెక్టులకు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలోనే శ్రీకారం చుట్టారని గుర్తుచేశారు. పదేళ్ల పాలనలో పాలమూరు--రంగారెడ్డి, కల్వకుర్తి ఎత్తిపోతలతోపాటు పలు సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేయడంలో బీఆర్ఎస్ పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులన్నింటినీ కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేస్తుందని.. పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని వంద శాతం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర విభజన చట్టం ప్రకారం కృష్ణా జలాల్లో తెలంగాణ హక్కులను సాధించి, రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుతామని చెప్పారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు మధుసూదన్‌రెడ్డి, వీర్లపల్లి శంకర్, ఈఎన్‌సీ (జనరల్) రమేశ్‌బాబు, సీఈ విజయభాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ప్రపంచ స్థాయి వేదికపై మెరిసిన టీజీఎస్ ఆర్టీసీ




ఢిల్లీలో రెండు రోజుల పాటు నిర్వహించిన అంతర్జాతీయ సదస్సు యూఐటీపీ ఇండియా బస్ కాన్ఫరెన్స్ 2026 ప్రపంచ స్థాయి వేదికపై తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) ప్రత్యేక గుర్తింపు సాధించింది. ఈ ప్రతిష్టాత్మక సదస్సులో టీజీఎస్ఆర్టీసీ ఎండీ వై.నాగిరెడ్డి కన్వీనర్ హోదాలో హాజరై ప్రసంగించారు. ఆర్టీసీని ఆర్థికంగా, నిర్వహణాపరంగా బలోపేతం చేసేందుకు చేపడుతున్న విప్లవాత్మక నిర్ణయాలు, పర్యావరణ అనుకూల ఎలక్ట్రిక్ బస్సుల విస్తరణ, ప్రయాణికులకు సురక్షితమైన డిజిటల్ సేవలు, ఆధునిక సంస్కరణలపై ఆయన సమగ్ర ప్రెజెంటేషన్ ఇచ్చారు. వేగంగా పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా నెట్-జీరో కార్బన్ ఉద్గారాల లక్ష్యంతో ఎలక్ట్రిక్ బస్సుల పెంపు, ఛార్జింగ్ మౌలిక వసతులు, స్మార్ట్ మొబిలిటీ, నేషనల్ కామన్ మొబిలిటీ కార్డ్ (ఎన్సీఎంసీ) అమలుపై ఈ సదస్సు స్పష్టమైన రోడ్‌మ్యాప్‌ను ఆవిష్కరించింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత ప్రిడిక్టివ్ మొబిలిటీ, ప్రకటనల ద్వారా అదనపు ఆదాయ మార్గాలు, ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ) పై నిపుణులు కీలక సూచనలు చేశారు. ఈ సమావేశంలో వివిధ రాష్ట్రాల రవాణా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్లు, విధాన రూపకర్తలు, అంతర్జాతీయ నిపుణులు, స్టార్టప్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ట్రైబ్స్‌కు చట్టాల పట్ల అవగాహన ఉండాలి

- విద్యార్థి దశలోనే పూర్తి పరిజ్ఞానం అవసరం
- తొర్రూర్ ప్యానల్ కమిటీ సభ్యుడు అడ్వకేట్ సైదులు




**తొలి సమయంమహబూబాబాద్/మరిపెడ ఆగస్టు 7**
ట్రైబల్ ప్రజలు కేంద్ర, రాష్ట్రానికి సంబంధించిన ట్రైబల్ చట్టాలు, పథకాలపై అవగాహన కలిగి ఉండాలని, మహబూబాబాద్ జిల్లాలో దాదాపు 60శాతం ప్రజలు గిరిజన, కొయ జాతి ప్రజలు ఉన్నారని వారి పిల్లలకు విద్యార్థి దశలోనే అవగాహన కల్పించేందుకు న్యాయసేవాధికార సంస్థ కృషి చేస్తుందని తొర్రూర్ ప్యానల్ కమిటీ సభ్యుడు అడ్వకేట్ తొనుకూరి సైదులు అన్నారు. శుక్రవారం ఆయన మరిపెడ మునిసిపల్ కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అడ్వకేట్ సైదులు మాట్లాడుతూ దేశంలో వెనుకబడిన ప్రజానికమైన ట్రైబల్స్ ఎన్నో ఏళ్లుగా బాహ్యప్రపంచానికి దూరంగా, అటవీ ప్రాంతంలో ఆవాసం ఏర్పరుచుకని ఉన్నారన్నారు. అలాంటి ట్రైబ్స్ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు చట్టాలు, పథకాలు రూపొందించి వారి అభ్యున్నతికి కృషి చేస్తున్నాయన్నారు. ప్రజలకు ఎలాంటి అన్యాయం జరిగినా న్యాయశాఖ వారికి ఎల్లప్పుడు అండగా నిలుస్తుందని, వారి కోసం ఏర్పటు చేసిన చట్టాలను తెలుసుకుని కోర్టులను ఆశ్రయిస్తే వారికి న్యాయం చేకూరుతుందన్నారు. అదే విధంగా విద్యకు దూరమైన గిరిజన, కోయ, వెనుకబడిన తరగతుల ప్రజలకోసం కూడా 2009లో కేంద్రం విద్యా యాక్ట్ తీసుకుని వచ్చి బడీడు పిల్లలు తప్పనిసరిగా బడికి పంపాలని చట్టం తీసుకురావటం జరిగిందన్నారు. అదే విధంగా సాంకేతికత, పట్టణ నాగరికతకు దూరంగా ఉన్న ట్రైబ్స్ కోసం పీఎం ఆవాస్ యోజన, పీఎం కుసుమ్ యోజన, ఉపాధి తదితర పథకాలను తీసుకురావటం జరిగిందన్నారు. సమాజంలోని మంచి, చెడుల నిర్ధారణ చట్టాల పట్ల అవగాహన విద్యార్థి దశ నుంచే కలిగి ఉండటం కీలకమని, తద్వారా దేశంలో నేరాల సంఖ్య అదుపులోకి వస్తుందన్నారు. ఈ కార్ర్యకమంలో ప్రిన్సిపల్ రామ్ మోహన్, వైస్ ప్రిన్సిపల్ రాజ్ కుమార్, ఉపాధ్యాయులు జీ. ఉపేందర్, బి. భావ్ సింగ్, ఏ. నరేష్, బీ. వీరన్న, పీఈటీ ప్రభు, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లోకి భారీగా కాంగ్రెస్ నాయకుల వలస

- మాజీ మంత్రి రెడ్యానాయక్ సమక్షంలో
- గులాబీ గూటికి సీనియర్ నేత బోడ సక్రాం నాయక్



**తొలి సమయంమహబూబాబాద్/మరిపెడ ఆగస్టు 7**
మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయని బీఆర్ఎస్ నాయకులు పేర్కొంటున్నారు. కాంగ్రెస్ పార్టీ విధానాలపై అసంతృప్తితో పలువురు నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్న నేపథ్యంలో శుక్రవారం చిన్నగూడూరు మండలం ఉగ్గంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు బోడ సక్రాం నాయక్ బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. కురవి మండలం హరిదాసు తండాకు చెందిన బోడ సక్రాం నాయక్‌ను డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డి.ఎస్. రెడ్యానాయక్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కొత్తగా పార్టీలో చేరిన నాయకుడికి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే డి.ఎస్. రెడ్యానాయక్ మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలులో వైఫల్యం కారణంగా ప్రజలతో పాటు నాయకుల్లోనూ తీవ్ర అసంతృప్తి నెలకొందన్నారు. ఆ అసంతృప్తి ఫలితంగానే వివిధ పార్టీలకు చెందిన నాయకులు స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌లో చేరుతున్నారని పేర్కొన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలే పార్టీకి ప్రజల్లో విశ్వాసాన్ని తీసుకొచ్చాయని ఆయన అన్నారు. అందుకే ఒకప్పుడు ఇతర పార్టీల్లో ఉన్న నాయకులు సైతం తిరిగి గులాబీ గూటికి చేరుతున్నారని చెప్పారు.డోర్నకల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ బలం రోజురోజుకూ పెరుగుతోందని, రానున్న రోజుల్లో మరిన్ని కీలక నాయకులు పార్టీలో చేరనున్నారని రెడ్యానాయక్ వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ నుంచి వలసలు కొనసాగడం ఖాయమని, నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రభంజనాన్ని ఏ శక్తీ అడ్డుకోలేదని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## చిన్న కాంట్రాక్టర్లపై భారీ జరిమానాలు కరెక్ట్ కాదు: మంత్రులు కోమటి రెడ్డి, వివేక్



: రోడ్ల నిర్మాణ పనులు చేస్తున్న చిన్న కాంట్రాక్టర్లను మైనింగ్ నిబంధనల పేరుతో భారీ పెనాల్టీలతో వేధించడం సరికాదని ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. రూ.5 కోట్ల పనికి రూ.54 కోట్ల పెనాల్టీ విధించడం దుర్మార్గమని... చిన్న కాంట్రాక్టర్లను ఇలాంటి భారీ పెనాల్టీలతో ఇబ్బందులకు గురిచేయడం సరికాదని అన్నారు. అక్రమ మైనింగ్ చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అధికారులు.. ప్రభుత్వ అభివృద్ధి పనులు చేస్తున్న చిన్న కాంట్రాక్టర్లపై దౌర్జన్యంగా వ్యవహరించడం పట్ల ఆయన విస్మయం వ్యక్తం చేశారు. మైనింగ్‌కు సంబంధించిన సమస్యలు, రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న రోడ్ల నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, వివేక్ వెంకటస్వామి శుక్రవారం సెక్రటేరియట్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మైనింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు తమ సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా రోడ్ల నిర్మాణ పనులు చేపడుతున్న చిన్న కాంట్రాక్టర్లపై భారీగా పెనాల్టీలు విధించడం, మెటల్ పర్మిషన్ల విషయంలో ఎదురవుతున్న ఇబ్బందులు, నిర్మాణ సామగ్రి లభ్యతలో సమస్యలను వివరించారు. కాంట్రాక్టర్లు అగ్రిమెంట్ ప్రకారం ప్రభుత్వ పనులు నిర్వహిస్తున్నారని, నిర్మాణ పనులకు అవసరమైన మెటీరియల్ విషయంలో వారిని అనవసరంగా ఇబ్బందులకు గురిచేయకూడదని కోమటిరెడ్డి సూచించారు.
మైనింగ్ అధికారుల వేధింపుల నేపథ్యంలో కాంట్రాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి ఆత్మహత్యకు కారణమైన అధికారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ఘటనపై సమగ్రంగా విచారణ జరిపి, బాధ్యులుగా తేలిన వారిపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామిని మంత్రి కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఉత్తమ ప్రమాణాలతో రోడ్లను నిర్మించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా హ్యామ్ విధానంలో రోడ్ల నిర్మాణాన్ని చేపట్టిందని కోమటిరెడ్డి తెలిపారు. 2028 ఆగస్టు నాటికి హ్యామ్ రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేయడమే తమ లక్ష్యంగా తెలిపారు. ఈ రోడ్ల నిర్మాణానికి అవసరమైన మెటల్, మట్టి, ఇసుక వంటి నిర్మాణ సామగ్రి సకాలంలో అందుబాటులో ఉండటం అత్యంత కీలకమని మంత్రి స్పష్టం చేశారు. 34 ప్యాకేజీలుగా చేపడుతున్న హ్యామ్ రోడ్ల నిర్మాణానికి సుమారు 290 కోట్ల టన్నుల కంకర, 352 కోట్ల క్యూబిక్ మీటర్ల మట్టి, 5.53 కోట్ల క్యూబిక్ మీటర్ల ఇసుక అవసరం ఉంటుందని మంత్రి తెలిపారు. ఇంత భారీ స్థాయిలో రోడ్ల నిర్మాణం చేపడుతున్నప్పుడు నిర్మాణ సామగ్రి కొరతతో పనులు నిలిచిపోకూడదని.... మెటల్, ఇసుక, మట్టి సకాలంలో అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మెటల్ పర్మిషన్ల విషయంలో కాంట్రాక్టర్లను అనవసరంగా ఇబ్బంది పెట్టకుండా.. అవసరమైన అనుమతులు వేగంగా వచ్చేలా గ్రీన్ చానల్ ఏర్పాటు చేసి, ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని కోమటిరెడ్డి అధికారులను ఆదేశించారు.
మైనింగ్ సమస్యల వల్ల రోడ్ల నిర్మాణం ఆగిపోవద్దు- మంత్రి వివేక్ రాష్ట్రంలో చేపడుతున్న భారీ రోడ్ల నిర్మాణ పనులకు మైనింగ్‌కు సంబంధించిన సమస్యలు ఆటంకంగా మారకూడదని మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకట స్వామి స్పష్టం చేశారు. ప్రభుత్వం చేపడుతున్న హ్యామ్ రోడ్ల నిర్మాణం ద్వారా గ్రామీణ ప్రాంతాలు, పట్టణాలు, జిల్లా కేంద్రాల మధ్య మెరుగైన రహదారి కనెక్టివిటీ ఏర్పడుతుందని, రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి రోడ్లే కీలకమైన మౌలిక వసతులని ఆయన పేర్కొన్నారు. కోమటిరెడ్డి లేవనెత్తిన అంశాలపై వివేక్ సానుకూలంగా స్పందించారు. కాంట్రాక్టర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించి, నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత మైనింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. రోడ్ల నిర్మాణానికి అవసరమైన నిర్మాణ సామగ్రి అందు బాటులో ఉండేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని, అభివృద్ధి పనులకు ఎలాంటి ఆటంకాలు కలగ కుండా చూడాలని మంత్రులు అధికారులకు స్పష్టం చేశారు. సమావేశంలో ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డి, టీజీఎండీసీ ఎండీ అనుదీప్ దురిశెట్టి, ఆర్ అండ్ బి సీఈ బి.వి.రావు, పాల్గొన్నారు.

## కరెన్సీ నోట్లపై అంబేద్కర్ చిత్రాన్ని ముద్రించాలి: మంత్రి అడ్లూరి



భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రాన్ని కరెన్సీ నోట్లపై ముద్రించాలని కేంద్ర ప్రభుత్వం, రిజర్వ్ బ్యాంకును రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కోరారు. ఈ అంశాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రివర్గం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం తరపున కేంద్రానికి అధికారికంగా విజ్ఞప్తి చేసేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. శుక్రవారం న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో మంత్రి లక్ష్మణ్‌కుమార్ విలేఖరులతో మాట్లాడారు. అంబేద్కర్ కేవలం రాజ్యాంగ శిల్పి మాత్రమే కాదని, ప్రపంచ ప్రఖ్యాత ఆర్థికవేత్త అని పేర్కొన్నారు. రిజర్వ్ బ్యాంకు ఏర్పాటుకు ముందు జరిగిన ద్రవ్య విధాన చర్చల్లో ఆయన ఆర్థిక ఆలోచనలు, సూచనలు విశేష ప్రభావం చూపాయని వివరించారు. దేశ ఆర్థిక వ్యవస్థకు ప్రతీకగా నిలిచే కరెన్సీ నోట్లపై అంబేద్కర్ చిత్రాన్ని ముద్రించడం ద్వారా రాజ్యాంగ విలువలు, సామాజిక న్యాయం, సమానత్వం పట్ల భారతదేశ నిబద్ధత ప్రపంచానికి మరింత బలంగా చాటిచెప్పినట్లవుతుందన్నారు. కరెన్సీపై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షుడు జరిపోతుల పరుశురాం నాయకత్వంలో.. ప్రతీ పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ఇప్పటివరకు 26 సార్లు జంతర్‌మంతర్‌లో శాంతియుత ధర్నాలు నిర్వహిస్తూ ఈ అంశంపై డిమాండ్ చేస్తున్నారని మంత్రి తెలిపారు. అనంతరం జంతర్‌మంతర్‌లో కొనసాగుతున్న ధర్నాకు మంత్రి సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య, ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కాశీ పాల్గొన్నారు.

PUBLICATIONS AND PRINTERING BY VEMULA AYODHYA RAMULU, H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506101, TELTEL NO 12283, PHONE NUMBER 9000689544...